A1TV NEWS

నేటి

APTEL 2023/16425

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 139 బుధవారం డిసెంబర్ 13- 2023 పేజీలు 4. వేల :4 /

## వైసీపీలో ఓటమి భయం

# పట్టుకుందా..?

ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్ 12: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ప్రభావం ఆంధ్రప్రదేశ్ పాలిటిక్స్ పై పడినట్లుగా కనిపిస్తోంది. తెలంగాణలో రెండు సార్లు గెలిచి మూడో సారి అధికారాన్ని చేజార్చుకున్న బీఆర్ఎస్ పార్టీ పొరపాట్లను చూసి ఏపీలోని అధికార వైసీపీ తమ చక్కదిద్దుకునే పనిలో పడినట్లుగా కనిపిస్తోంది.ప్రజల్లో ఆదరాభిమానం లేని తమ పార్టీ నాయకులు, ఎమ్మెల్యేల్లో కొందర్ని వడపోసే కార్యక్రమాన్ని చేపట్టింది. రాబోయే ఎన్నికల్లో వారి ప్రభావం ఏమాత్రం పార్టీపై పడకుండా ఆయా నియోజకవర్గాల బాధ్యతలను వేరే వ్యక్తులకు అప్పగిస్తూ నూతన ఇన్చార్జులను నియమిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగానే ఏపీలోని 11 నియోజకవర్గాల ఇన్చార్జులను మార్చినట్లుగా మంత్రి బొత్స సత్యనారాయణ ప్రకటించారు.

ఏపీలో ఎన్నికలకు తగిన వ్యూహాలు, కార్యాచరణను రూపొందించే పనిలో బిజీగా ఉంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ. ఐదేళ్ల పాలనలో ప్రజలకు సంక్షేమ పథకాలు, ఎన్నికల వాగ్దానాలు 90శాతం పూర్తి చేశామని చెప్పుకుంటున్న అధికార పార్టీకి నాయకుల్లో కొందరి సమర్థత, ప్రజల్లో వారి పట్ల ఉన్న పేరు, ప్రతిష్టల్ని దృష్టిలో పెట్టుకొని 11నియోజకవర్గాల్లో ఇన్చార్జులను మార్చుతూ నిర్ణయం తీసుకుంది. మరీ ముఖ్యంగా మంగళగిరిలో ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డిని కాదని గంజి చిరంజీవిని ఇన్చార్జిగా నియమించారు. అదే వరుసలో ఎవరైతే వచ్చే ఎన్నికల్లో గెలిచే అవకాశం తక్కువగా ఉంటుందో ఆయా నియోజకవర్గాలకు కొత్త వారికి అప్పగిస్తూ ఇన్చార్జులుగా నియమించింది వైసీపీ అధిష్టానం.

వైసీపీ కొత్తగా ఇన్చార్జులను మార్చిన నియోజకవర్గాలు ఇవే..


ప్రత్తిపాడు–బాలసాని కిషోర్ కుమార్,కొండేపి– ఆదిమూలపు సురేశ్,వేమూరు– వరికూటి అశోక్ బాబు,తాడికొండ–సుచరిత,సంతనూతలపాడు–మేరుగ నాగార్జున, చిలకలూరిపేట– మల్లెల రాజేష్,గుంటూరు పశ్చిమ– విడదల రజినీ అద్దంకి– శ్రీ పాణెం హనిమిరెడ్డి,మంగళగిరి–గంజి చిరంజీవి,రేపల్లె – ఈవూరు గణేష్ గాజువాక– వరికూటి రామచంద్రరావులను మార్చారు.

గత ఎన్నికల్లో ఏపీలో వైసీపీ 151 అసెంబ్లీ స్థానాలను గెలుచుకుంది. అయితే ఈసారి 2024 ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో గతంలో కంటే అధికంగా అంటే నూటికి నూరు శాతం సీట్లను తామే కైవసం చేసుకుంటామని శపథం చేసింది. 175 స్థానాల్లో వైసీపీ విజయకేతనం ఎగురవేస్తామని ప్రకటించింది. అయితే తెలంగాణ ఫలితాల తర్వాత వైసీపీ పునరాలోచనలో పడినట్లుగా తెలుస్తోంది. దీనికి తోడు తమ పార్టీ గుర్తుతో గెలిచిన మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణా రెడ్డి రాజీనామా చేయడంతో ఇప్పటి నుంచి దిద్దుబాటు చర్యలు చేపట్టింది. అయితే మంత్రి బొత్స సత్యనారాయణ మాత్రం రాబోయే ఎన్నికల్లో విజయం కోసం పలువురిని మార్చినట్లు ప్రకటించారు.

# చంద్రబాబు రాజకీయ చాణిక్యం అదే..!

ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్ 12:

చంద్రబాబు రాజకీయ చాణిక్యుడు. తాజా రాజకీయాలకు అనుగుణంగా పావులు కదపగలరు.అందుకు అనుగుణంగా నిర్ణయాలుతీసుకోగలరు. అయితే ఇది చాలా సందర్భాల్లో ఫలించాయి.మరికొన్ని సందర్భాల్లో వికటించాయి. తనకు ఇబ్బందులు ఎదురైన ప్రతిసారి అధిగమించేందుకు చంద్రబాబు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తారు. రెండుసార్లు బిజెపితో పొత్తు పెట్టుకుని విజయం సాధించారు. ఇప్పుడు కూడా దేశవ్యాప్తంగా ఉన్న రాజకీయ పరిస్థితులను అంచనా వేసుకుని.. బిజెపి విషయంలో అడుగులు వేస్తున్నారుభారతీయ జనతా పార్టీకి దక్షిణాది రాష్ట్రాలు అంతగా అచ్చి రావడం లేదు. ఎంతో కొంత బలం ఉన్న కర్ణాటకలో సైతం మొన్నటి ఎన్నికల్లో ఆ పార్టీ ఓటమి చవిచూసింది. తెలంగాణ ఎన్నికల్లో సైతం ప్రభావ శీలిగా ఉండలేకపోయింది. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఓట్లు, సీట్లను పెంచుకుంది. బిజెపి ఒక్క హిందీ బెల్ట్ లో ప్రభావం చూపుతున్నా.. ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్న రాష్ట్రాల్లో మాత్రం బిజెపి మైనారిటీ పాత్రే. అందుకే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఇప్పటి మాదిరిగా ఏకపక్ష విజయం దక్కే అవకాశం లేదు. అందుకే బిజెపి



పునరాలోచనలో పడింది.


దక్షిణాది రాష్ట్రాల విషయానికి వచ్చేసరికి కేరళలో ఒక్క స్థానం కూడా గెలిచే పొజిషన్ లేదు. కర్ణాటకలో సైతం మెజారిటీ సీట్లు దక్కే అవకాశం లేదు. తమిళనాడులో డీఎంకే, కాంగ్రెస్ కూటమి బలమైన పొజిషన్లో ఉంది. తెలంగాణలో గెలుపుతో కాంగ్రెస్ పార్టీ ఊపులో ఉంది. ఏపీలో బిజెపి పరిస్థితి చెప్పనక్కర్లేదు. ఈ పరిస్థితుల్లో తెలుగు రాష్ట్రాల్లో నెగ్గుకు రావడం ఎలా? అని బిజెపి ఆలోచన చేస్తోంది. ఈ తరుణంలోనే చంద్రబాబు తన రాజనీతిని బయటపెట్టారు. బిజెపికి ఓపెన్ ఆఫర్ ఇచ్చారు. తెలుగు రాష్ట్రాల్లో దాదాపు 20 ఎంపీ స్థానాలను గెలుచుకునే రాజమార్గం చూపించారు.

తెలంగాణ, ఏపీలో బిజెపితో పొత్తుకు చంద్రబాబు ప్రయత్నాలు ప్రారంభించినట్లు వార్తలు వస్తున్నాయి. తెలంగాణలో ఎంపీ ఎన్నికల్లో టిడిపి సాదరంగా మద్దతు తెలిపి.. ఏపీలో 5 నుంచి 10 ఎంపీ సీట్లను బిజెపికి ఇచ్చేందుకు చంద్రబాబు డిసైడ్ అయినట్లు ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో మద్దతుతో పాటు ఏపీలో పార్లమెంట్ స్థానాలను విడిచిపెట్టి.. అసెంబ్లీ సీట్లు మాత్రం జనసేనకు ఇవ్వాలని చంద్రబాబు ఆలోచన చేస్తున్నట్లు టాక్ నడుస్తోంది. వచ్చే ఎన్నికల్లో మరోసారి అధికారంలోకి రావాలంటే బీజేపీకి చంద్రబాబు ఆఫర్ అనివార్యం అనిపిస్తోందని తెలుస్తోంది. అందుకే బిజెపి సైతం గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం ఉందని కామెంట్స్ వినిపిస్తున్నాయి. సరైన టైంలో చాణుక్యం చూపి చంద్రబాబు బిజెపిని తనవైపు తిప్పుకునేందుకు చేస్తున్న ప్రయత్నాన్ని విశ్లేషకులు అభినందిస్తున్నారు. రాజకీయ వ్యూహం అంటే అలానే ఉండాలని వ్యాఖ్యానిస్తున్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న భట్టి విక్రమార్క

తిరుమల,డిసెంబర్12 :

**తెలంగాణ డిప్యూటీ** సీఎం భట్టి విక్రమార్క మంగళవారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆలయం వెలుపల మీడియాతో భట్టి మాట్లాడుతూ.. రెండు రాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలన్నారు. డిసెంబర్ 28న కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిన రోజు మరిన్ని సంక్షేమ పథకాలను ప్రారంభిస్తామని తెలిపారు. రైతు భరోసా అమలు చేయడానికి విధి విధానాలను త్వరలోనే ఖరారు చేస్తామని భట్టి విక్రమార్క వెల్లడించారు. శ్రీవారి ఆశీస్సులు నిత్యం తెలుగు రాష్ట్రాలపై ఉండాలని తెలంగాణ మంత్రి భట్టి విక్కమార్క తెలిపారు. తెలంగాణ ప్రజలు చరిత్రాత్మకమైన తీర్పు ఇచ్చారని ప్రశంసించారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీ నెరవేరుస్తామన్నారు. దేశంలో ఎవరూ ఉచిత కరెంట్ ఆలోచన చేయని రోజుల్లోనే వైఎస్ ఆర్ అమలు చేశారని ప్రశంసించారు. ఉచిత కరెంట్ కాంగ్రెస్ పెటెంట్ అని భట్టి చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ 64 సీట్లు గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. తెలంగాణకు ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి సేవలందిస్తున్నారు.



# ఆళ్లతోనే ఆగుతుందా..

# వైసీపీలో ముసలం మొదలయ్యిందా..?

ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్ 12: ఊహించిందే జరుగుతుందా... జగన్ పార్టీలో జగడం మొదలయిందా.. రానున్న కాలంలో మరిన్ని వార్తలు వినబోతున్నామా... ఎమ్మెల్యేలతో పాటు కీలక నేతలు కూడా రాజీనామా చేస్తారా?ప్రస్తుతం వైసీపీలో ఇదే చర్చ మొదలయింది. జగన్ కు అత్యంత విధేయుడు.. నమ్మకస్థుడిగా ఉన్న ఆళ్ల రామకృష్ణారెడ్డి రాజీనామాతో ఈ అనుమానం మరింత బలపడుతుంది. ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికలకు ఇంకా ఎంతో సమయం లేదు. మార్చి నెలలో షెడ్యూల్ విడుదలయ్యే అవకాశముంది. అంటే జగన్ పాలనకు కేవలం తొంభయి రోజులు మాత్రమే గడువు ఉంది. ఈ నేపథ్యంలో మరింత మంది నేతలు కీలక నిర్ణయం దిశగా అడుగులు వేసే అవకాశముందన్న హెచ్చరికలు అందుతున్నాయి.

ఎవరికి ఇష్టం? ఏ నేత నియోజకవర్గాన్ని వదులుకునేందుకు సిద్ధపడరు. తనంతట తానుగా వదిలిపెట్టడు. జనం తీర్పుతో ఓటమి పాలయితే తప్ప నియోజకవర్గానికి దూరం కావాలని యత్నించడు. అధినాయకత్వం నిర్ణయం తీసుకున్నా దానిని వ్యతిరేకిస్తారు. తాను ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గంలో మరొకరి పెత్తనానికి ఎవరు మాత్రం ఇష్టపడి.. జగన్ పై అభిమానంతో తలూపి వెళ్లిపోతారు. ఎవరూ వెళ్లరు. జగన్ నుంచి ఎమ్మెల్యే వరకూ ఎవరి స్థాయిలో వారికి పదవి ముఖ్యం. అంతే తప్ప తనను తప్పించడానికి ఏమాత్రం ప్రయత్నాలు చేసినా అందుకు అంగీకరించడు. అవసరమైతే ఎదురుతిరుగుతాడు. ఇది జగన్ పార్టీలోనే కాదు. ఏ పార్టీలోనైనా కామన్ గా కనిపించే అంశమే. అందుకు జగన్ ప్రత్యేకమేమీ కాదు.కొందరికి టిక్కెట్లు రావంటూ...గడప గడపకు ప్రభుత్వం సమీక్ష సమావేశాల్లో కొందరికి టిక్కెట్లు రావని కూడా జగన్ నేరుగా స్పష్టం చేశారు. అయినా వాళ్లంతా తన వాళ్లేనని చెప్పుకొచ్చారు. నిజానికి ఆళ్ల రామకృష్ణారెడ్డి గత ఎన్నికల్లోనే పోటీకి దూరమని చెప్పినా జగన్ వినలేదు. ఆళ్లకే టిక్కెట్ ఇచ్చారు. పైగా ఎన్నికల ప్రచారంలో ఆళ్లను గెలిపిస్తే మంత్రిని చేస్తానని చెప్పారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి పదవి ఇవ్వలేదు. కేవలం సామాజికవర్గం బూచిగా చూపి ఆయనను కేబినెట్‌కు దూరం పెట్టేశారు. కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలు చేయడం కోసం ఉన్నవారిని... నమ్మకమైన నేతలను పోగొట్టుకోవడానికి జగన్ సిద్ధపడినట్లు వైసీపీలో గత కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. ఆ ప్రచారాన్ని నిజం చేస్తూ ఆళ్ల రామకృష్ణారెడ్డి రాజీనామా చేశారు. గంజి చిరంజీవిని మంగళగిరి నియోజకవర్గం వైసీపీ ఇన్‌ఛార్జిగా నియమిస్తారని తెలుసుకున్న ఆళ్ల ముందుగానే రాజీనామా చేశారు.పదవులు అంటే...ఇప్పుడు ఆళ్ల వంతయింది. ఇక చాలా మంది అదే బాటలో పయనించే అవకాశం ఉంటుంది. ఎవరూ జగన్ కోసం తమ రాజకీయ జీవితాన్ని పణంగా పెట్టేందుకు సిద్ధంగా ఉండరు. జగన్‌కు ముఖ్యమంత్రి పదవి ఎంత ముఖ్యమో ఎమ్మెల్యేలకు వారి పదవి అంతే ప్రాధాన్యం. అవసరం కూడా. అవసరమైతే పార్టీని వీడి మరొక పార్టీలో చేరి పోటీ చేస్తారు తప్పించి లాయల్టీ అన్నది రాజకీయాల్లో కనిపించని దృశ్యమనే అనుకోవాలి. అందుకే జగన్ కూడా ఆచితూచి అడుగులు వేయాల్సి ఉంటుంది. తనను దూరం చేసుకుని ఎక్కడికీ పోలేరులే అని మొండికి పోతే ఆళ్ల తరహాలోనే మరికొందరు కూడా రాజీనామాకు సిద్ధపడతారనడంలో ఏ మాత్రం సందేహం లేదు. ఇప్పుడు ఆళ్ల రామకృష్టారెడ్డి రాజీనామా వ్యవహారాన్ని చక్కదిద్దుకోగలిగితే సరి. లేకుంటే పెద్ద డ్యామేజీ అనుకోవాలి. ఏమవుతుందిలే అని పట్టుదల.. పంతానికి జగన్ వెళితే మాత్రం ముందున్నవన్నీ సమస్యలేనని చెప్పకతప్పదు






# ఫైబర్ నెట్ కేసు..

## విచారణను వచ్చే నెలకు వాయిదా వేసిన

# సుప్రీంకోర్టు



ఏపీ ఫైబర్ నెట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ పై సుప్రీంకోర్టులో ఈ రోజు విచారణ జరిగింది. తదుపరి విచారణను జనవరి 17కి జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ బేలా త్రివేదిలతో కూడిన ధర్మాసనం వాయిదా వేసింది. కేసుకు సంబంధించి ఇటు చంద్రబాబు కానీ, అటువైపు ఏపీ ప్రభుత్వం కానీ ఎలాంటి వ్యాఖ్యలు చేయకూడదని సూచించింది. చంద్రబాబు తరపున సీనియర్ కౌన్సిల్ సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపించారు. మరోవైపు స్కిల్ డెవలప్ మెంట్ కేసులో తనపై నమోదైన ఎఫ్ఐఆర్ ను క్వాష్ చేయాలని కోరుతూ చంద్రబాబు దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టు తీర్పు వెలువడాల్సి ఉంది. ఈ కేసులో తీర్పు ఇతర కేసులపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది.

# విద్యా వ్యవస్థ ను నిర్వీర్యం చేస్తున్న సీఎం జగన్.

## -నాడు నేడు పేరుతో వైకాపా నేతల హస్తంతో అవినీతి చేస్తున్న విద్యాశాఖ అధికారులు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 12:
రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగం పట్ల నిర్లక్ష్యం వీడి విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్ డిమాండ్ చేశారు. నంద్యాల పట్టణంలోని పార్టీ కార్యాలయంలో పి డి ఎస్ యూ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా పీ డీ ఎస్ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో విప్లవం తీసుకొచ్చామని ప్రగల్భాలు పలుకుతుందని దీన్ని పీ డి ఎస్ యూ గా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం అమలు చేయాలని తీసుకున్న తప్పుడు నిర్ణయాన్ని వ్యతిరేకించకుండా ఆయనకు వత్తాసు పలకడం సిగ్గుచేటు అని విమర్శించారు గ్రామీణ ప్రాంతాలకు చెందిన పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులను చదువుకు దూరం చేయాలని ఆలోచనతో జీఓ నెం 84,85,117 లను తీసుకొచ్చిందని వీటి వల్ల 3,4,5 తరగతులను హైస్కూల్ విలీనం చేస్తూ గ్రామీణ ప్రాంతాలలో వుండే 4700 ప్రాథమిక పాఠశాలలు మూతబడ్డాయని అన్నారు అలాగే పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని తన తండ్రి వైఎస్సార్ గారు ఫీజ్ రియంబర్స్ మెంట్ తీసుకొస్తే తన కొడుకు మాత్రం దాన్ని జీఓ 77 ద్వారా రద్దు చేస్తూ పేద విద్యార్థులకు విద్య అందని ద్రాక్షలా సీఎం జగన్ చేయడం దుర్మార్గమన్నారు అలాగే తాను అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ హాస్టల్ ల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు అవుతున్న హాస్టల్ లలో నెలకొన్న



సమస్యలను గాలికి వదిలేశారని ఎద్దేవా చేశారు. వసతి గృహాలకు సన్న బియ్యం సరఫరా చేస్తాం,ప్రతి వసతి గృహానికి సొంత భవనాన్ని ఏర్పాటు చేస్తామని మరియు మెస్ కాస్మొటిక్ ఛార్జీలు పెంచుతామని చెప్పి విద్యార్థులను మోసం చేశారని అన్నారు రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాకో మెడికల్ కాలేజి తీసుకొచ్చామని చెప్పి అందులో సీట్లను మాత్రం ఎ, బి, సి, కేటగిరీ ల విభజిస్తు 107,108 జీవోలు తీచుకొచి సీట్లను అమ్ముకొని నిరుపేద విద్యార్థులను మోసం చేస్తున్నారని అన్నారు పెండింగ్ లో ఉన్న జగనన్న విద్యాదీవెన వసతి దీవెన నిధులను తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నంద్యాల జిల్లా కార్యదర్శి రాంబాబు మాట్లాడుతూ ప్రజా సంకల్ప యాత్రలో నిరుద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని నిరుద్యోగులకు హామీ ఇచ్చి వాటిని పూర్తిగా వదిలేశారు సెప్టెంబర్ 5న మెగా డీఎస్సీ విడుదల చేస్తానని చెప్పి ఇప్పటికీ ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయకుండా నిరుద్యోగులను నట్టేట ముంచారని ఆవేదన వ్యక్తంచేశారు ఖాళీగా వున్న 2 లక్షల 50వేల ఉద్యోగాలు వుంటే 10వేల ఉద్యోగాలు భర్తీ చేసి డబ్బా కొట్టుకుంటున్నారని అన్నారు. పెండింగ్ లో ఉన్న ఉద్యోగాలకు జ్యాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పి వాలంటీర్లకు జాబ్ లు వదిలి మేము ఉద్యోగాలు వదిలామని గొప్పలు చెప్పుకోవడం సిగ్గు చేటు అని అన్నారు రాబోయే రోజుల్లో విద్యార్థులు,నిరుద్యోగులు జగన్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి సిద్దంగా ఉన్నారని ఇప్పటికైనా మీ తీరుని మార్చుకొని విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పీ డి ఎస్ యూ నాయకులు రమణ,సతీష్, వంశీ,శివ,సురేంద్ర, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి హ్యాండ్ హెల్పర్స్ యూనియన్ నిరవధిక సమ్మె.


ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 12:
పాణ్యం మండలంలో బస్టాండ్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం రోజు ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి హ్యాండ్ హెల్పర్స్ యూనియన్ నిరవధిక సమ్మె కార్యక్రమానికి సెట్టర్ నాయకురాలు వెంకటమ్మ అధ్యక్షత నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా ఉపఅధ్యక్షులు గౌస్, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు శ్యామలమ్మ మరియమ్మ, ప్రభావతమ్మ . అనసూయ. ఆదిలక్ష్మి ప్రభాతము పాణ్యం మండల సీఐటీయూ ,కార్యదర్శి కె భాస్కర్ . మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేస్తానని వారి యొక్క వేతనాలు పెంచుతానని చెప్పిన వాగ్దానాన్ని అమలు చెయ్యాలని సిఐటియు ఆధ్వర్యంలో అనేక రూపాలలో ఆందోళనలు చేశారని రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం 12వ తారీకు నుంచి నిరవధిక సమ్మె కొనసాగుతుందని ఇప్పుడు ఇచ్చేటువంటి వేతనం 11500 ఇస్తున్నప్పటికీ ఇప్పుడు ఉన్న నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ఒకపక్క గ్యాస్



తదితర ధరలు పెరిగిపోయాయి అని అందుకు అనుకూలంగా సుప్రీంకోర్టు చెప్పిన ప్రకారం సమాన పనికి సమాన వేతనం 26,000 ఇవ్వాలని. ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తించాలని 2017 నుంచి ఉన్న బకాయి బిల్లులు వెంటనే చెల్లించాలని. అంగన్వాడి హ్యాండ్ హెల్పర్స్ యూనియన్. న్యాయమైన 14 రకాల డిమాండ్లు ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి, యువజన, ప్రజా సంఘాల నాయకులు ఎస్ ఎఫ్ ఐ ప్రతాప్, ఏఐఎఫ్బి జిల్ల నాయకుడు వనం వెంకటాద్రి, సమాజ్ వాది పార్టీ జిల్లా అధ్యుడు. శివకృష్ణ, యాదవ్ , అటో యూనియన్ నాయకుడు నగరజు, రాజ మండలంలోని అన్ని గ్రామాల అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

## ఓటు లేని విద్యార్థులు జగనన్న రావాలని కోరితే ఓటు హక్కు ఉన్న ఉద్యోగులు సిపిఎస్ అమలు చేయలేదని బాధపడుతున్నారు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 12:
ఉపాధ్యాయులు వేతనాలు పెంచడం లేదని సిపిఎస్ అమలు చేయలేదని పోరాడుతున్నారు. ఒకరు ఆత్మహత్య చేసి చనిపోయారు అలాగే కాంటాక్ట్ కార్మికులు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఆశ వర్కర్లు అసంఘటిత రంగ కార్మికులు కళాశాలలో పనిచేస్తున్న లెక్చర్స్ యూనివర్సిటీ లలో పనిచేస్తున్న ప్రొఫెసర్లు వేతనాలు పెంచమని రెగ్యులర్ చేయమని పోరాడుతున్నారు వీరందరినీ అరెస్టులు చేయడము అక్రమ కేసులు బనాయించడం చేస్తున్నారు. పది రోజుల క్రితం విద్యార్థులు హాస్టల్ సౌకర్యాలు కల్పించాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా విద్యా వసతి పెంచాలని పోరాటం చేస్తున్నారు విద్యావంతులైన నిరుద్యోగులు ఖాళీ పోస్టులు భర్తీ చేసి ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఉద్యమాలు చేసే అక్రమ కేసులు బనాయించి జైల్లోకి పంపుతున్నారు కరెంట్ చార్జీలు నిత్యావసర వస్తువుల ధరలు ఎన్నడులేని విధంగా చెత్త పన్ను నీటి పన్ను పెంచిన ప్రభుత్వ విధానాలు వ్యతిరేకిస్తూ అన్ని వర్గాల ప్రజలు ఆందోళన చేస్తున్నారు వర్షాలు లేక కరువుతో బాధపడే రైతులు అధిక వర్షాలతో నష్టపోయిన రైతులు నష్టపరిహారం కోసం పోరాడుతున్నారు. వాణిజ్య పంటల రైతులందరూ మద్దతు ధర కావాలని కోరుతున్నారు. పేదవారందరూ ఇంటి స్థలము ఇల్లు నిర్మించుకొనుటకు ఐదు లక్షలు ఇవ్వాలని కోరుతున్నారు గ్రామీణ ఉపాధి పథకము పట్టణ ప్రాంతాల్లో అమలు చేస్తూ కనీస కూలీ 600 రూపాయలు ఇవ్వాలని కేరళ ప్రభుత్వం మాదిరి అమలు చేయాలని కోరుతున్నారు. పెట్రోలు డీజిల్ వంట గ్యాస్ ధరలు పెరిగి అన్నం రామచంద్ర అని ఆకలి కేకలతో ఆందోళన చెందుతూ రోడ్డు పక్కన పడుకొని ఎవరు బిచ్చం పెడతారని ఎదురుచూస్తున్నారు సేవా గుణం ఉన్నవాళ్లు వారికి అన్నం పెట్టే వాళ్ళు ఉన్నారు. పెళ్లిళ్ల ఇతర శుభకార్యాలు సందర్భంగా మిగిలిపోయిన భోజనాలు స్వచ్ఛంద సంస్థల వాళ్ళు తెచ్చి పెడుతున్నారు. వీరందరూ జగన్ ప్రభుత్వం వచ్చాక మాకు ఐదు రూపాయలు భోజనం లేకుండా పోయింది ఐదు రూపాయలు టిఫిన్ లేకుండా పోయింది అని అన్ని ప్రాంతాల్లో ఆటో వాళ్ళు పేదవాళ్ల లారీ డ్రైవర్లు హమాలీ కార్మికులు వ్యవసాయ కూలీలు చెప్పుకుంటూ తిట్టుకుంటూ ఉన్నారు. ఇవి సాక్షి కేబుల్ వారికి కనపడవా. వీటిని కూడా మీరు గమనించాలి విద్యార్థులు నంద్యాల పట్టణ పురవీధుల్లో జగనన్న కావాలని ర్యాలీ చేస్తుంటే ఎమ్మార్వో ఆఫీస్ వద్ద వందలాదిమంది అంగన్వాడి వర్కర్లు మాకు జగన్మోహన్ రెడ్డి మాట తప్పి మడమ తిప్పి అన్యాయం చేసినారని ఆవేశంతో ఆందోళన చేస్తూ కనీసం ఈ ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి మేము రిటైర్డ్ అయిన తర్వాత గ్రాజువిటీ ఇవ్వను అంటుంది అందుకే మా పోరాటం అని తెలియజేస్తున్నారు. ముఖ్యమైన విషయం విద్యార్థి సంఘాల వాళ్ళందరూ ఒక విద్యా సంస్థ గుండు గీయించి చేయి విరకొట్టి నారు అని నంద్యాల నుండి అమరావతిగా వరకు ఆందోళన చేసినారు. యాజమాన్యం వారు వందలాదిమంది విద్యార్థులను కూర్చోబెట్టి మా విద్యాసంస్థ యజమానులు మంచివారు అని చెప్పించారు. వీటన్నిటినీ నంద్యాల ప్రజలు గమనిస్తున్నారు. ముస్లిం సంఘాల నాయకులు వక్ఫ్ బోర్డు 1995 చట్టాన్ని రద్దు చేయాలని రాజ్యసభలో చేశారు వైసీపీ ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. ముస్లింల ముందర మొసలి కన్నీరు కారుస్తూ బిజెపి విధానాలను బలపరుస్తూ రాష్ట్రానికి ద్రోహం చేస్తూ ఉన్నారు అని సమావేశమైనారు. అలాగే కర్నూల్ లో హైకోర్టు ఏర్పాటు చేస్తానని విశాఖలో రాజధాని ఏర్పాటు చేస్తానని చెప్పిన జగన్ మాటలు నేటి వరకు అమలు కావడం లేదని విద్యావంతులు న్యాయమూర్తులు చదువుతున్న విద్యార్థులు నిరుద్యోగులు అందరూ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు ప్రత్యేక హోదా తీసుకుని రాకుండా మోడీని ప్రశ్నించడంలో చేతగాక ఎమ్మెల్యేలను మార్చిన అంత మాత్రాన మరల అధికారం రాదని పై వర్గాల వారు తెలియజేస్తున్నారు. ప్రధానంగా రిటైర్డ్ అయిన అధికారులు జడ్జీలు ఐఏఎస్ అధికారులు సిటిజన్ ఫోరం ఫర్ డెమొక్రసీ అనే సంస్థ ద్వారా ప్రజల్లో ప్రభుత్వ అక్రమ ఓట్లను గురించి మేలుకొలుపుతున్నారు. మరియు హ్యూమన్ రైట్స్ సంస్థ వారు రాజ్యాంగ హక్కులను హరించివేయబడుతున్నాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై పోరాడాలని ఉద్యమిస్తున్నారు. వీరందరూ జగనన్న పోవాలి అని తెలియజేస్తున్నారు. వీటన్నిటి పైన ప్రజలకు మీరు సమాధానము చెప్పాలి అని కోరిన ఆవాజ్ జిల్లా కార్యదర్శి మస్తాన్వలి





# ఎస్సీ హాస్టల్ విద్యార్థులకుకు ప్లేట్లు గ్లాసులు పంపిణీ.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 12:
నంద్యాల పట్టణంలో ,ఎస్సీ హాస్టల్ ఇంటర్, డిగ్రీ ,పీజీ .హాస్టల్లో ఉంటూ చదువుతున్న, విద్యార్థుల కొరకు డిసెంబర్ 12వ తేదీ మంగళవారం నాడు సొసైటీ ఫర్ రూరల్ ఎడ్యుకేషన్ ఎంపవర్మెంట్. ఆధ్వర్యంలో డాక్టర్. ఎం. రవి కుమార్ , పీడియాట్రీషియన్ ప్రొఫెసర్ ఆర్థిక సహాయంతో, వారి తల్లిదండ్రులు శ్రీమతి. ఏం. లక్ష్మీదేవి గంగన్న జ్ఞాపకార్థంగా, 100 స్టీల్ ప్లేట్లు, 100 స్టీల్ గ్లాసులు ,జిల్లా ఎస్సీ సోషల్ వెల్ఫేర్ అండ్ ఎంపవర్మెంట్ అధికారి శ్రీమతి ఎం.చింతామణి చేతుల మీదగా, హెచ్ డబ్ల్యూ ఓ వార్డెన్ బండారి వెంకటేష్,కి, అందించడం జరిగింది . ఈ కార్యక్రమంలో సమస్థ డైరెక్టర్ కొమ్ము పాలెం శ్రీనివాస్ మాట్లాడుతూ... సమాజంలో చదువుకుంటున్న విద్యార్థుల కోసం సహాయం అందించిన డాక్టర్ కి కృతజ్ఞత తెలియజేశారు. హాస్టల్ ముందు విద్యార్థులు చదువుకోవడానికి నంద్యాల రెవిన్యూ మెజిస్ట్రేట్ బి శ్రీనివాసులు గారు సిమెంట్ లాంగ్ బెంచీలు నాలుగు ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ కే శ్రీనివాసులు, వార్డ్ మునిరాజు , ఏపీ డిఎస్ ,జిల్లా అధ్యక్షుడు కృష్ణ, మండల అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, కార్యదర్శి జాన్సన్ సుభాష్ పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలి.




ఆంధ్రప్రగతి,మహానంది,డిసెంబరు12:
సుప్రీంకోర్టు తీర్పు ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని అంగన్వాడీ వర్కర్లు డిమాండ్ చేశారు. మంగళవారం మహానంది లోని తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీ వర్కర్లు ఎదుర్కుంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. అంగన్వాడీ వర్కర్ల సంగం నాయకులు సావిత్రమ్మ, లక్ష్మీ నారాయనమ్మ, గౌరీ, కైరున్నిసా ల ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు అమలు ప్రకారం గ్రాడ్యుటి అమలు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం తెలంగాణా కన్నా అదనంగా వేతనాలు పెంచాలని అన్నారు. పదవీ విరమణ చేసిన అనంతరం 5లక్షల బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు. వేతనంలో సగం పింక్షంన్ ఇవ్వాలన్నారు. ఫ్రీ స్కూల్ లను బలోపేతం చేయాలన్నారు. అంగన్వాడీ లకు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని అన్నారు. ప్రభుత్వ పథకాలు అమలు చేయడం లో తమ కృషి ఎంతగానో ఉందన్నారు. పనిభారంతో అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్నామని తెలిపారు. తమ కోర్కెలను అమలు చేసేంత వరకు దీక్షను విరమించమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు చండిదేవి, పాతిమ,సరస్వతి,పుష్పకల, మరియమ్మ, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక వనభోజన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి భూమా అఖిలప్రియ.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 12:
నంద్యాల పట్టణంలోని నూనెపల్లెలో కార్తీక వన భోజనం కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు భూమా అఖిలప్రియ కు భారీ ఎత్తున మహిళలు పూల వర్షంతో కురిపిస్తూ హారతులు ఇస్తూ భూమా నాయకత్వం వర్ధిల్లాలంటూ కేకలు వేస్తూ ఘన స్వాగతం పలికారు నూనెపల్లెకు భూమా అఖిల ప్రియ రాకతో పండుగ వాతావరణం నెలకొంది

నూనెపల్లె భీమలింగేశ్వర నాగుల కట్ట వద్ద కార్తిక అమావాస్య సందర్భంగా వనభోజన మహోత్సవాన్ని నిర్వహించారు. భీమలింగేశ్వర నాగుల కట్ట అన్నదాన భక్తబృందం ఆధ్వర్యంలో అన్నదానాన్ని విజయవంతంగా ముగించారు. కార్యక్రమానికి మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ముఖ్యఅతిథిగా హాజరై నాగుల కట్ట ఆలయంలో పూజలు నిర్వహించి అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. అన్నదాన కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి అఖిలప్రియకు అన్నదాన భక్తబృందం సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు, ప్రజలకు భోజనాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సీనియర్ న్యాయవాది తాతిరెడ్డి తులసి రెడ్డి, ఏవిఆర్ ప్రసాద్, చింతల సుబ్బరాయుడు, మాజీ కౌన్సిలర్ కృపాకర్ వాకా శివ శంకర్ యాదవ్, మంజుల సుబ్బరాయుడు, గుద్దేటి వెంకటేశ్వర్లు, మంచాల భాస్కర్ రెడ్డి, ఐరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, రమణయ్య గౌడ్, సగినాల తిమ్మయ్య, ఆళ్లగడ్డ పుల్లారెడ్డి, ఆళ్లగడ్డ సునీత, తోట చిన్న వెంకటసుబ్బయ్య, అజ్మీర్, చాంద్ బాషా, తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీలకు వేతనాల పెంపు కోసం గ్రాట్యూటీ అమలు కోసం నిరవధిక సమ్మె.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 12:
రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్లు ఆయాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ గత నాలుగున్నర సంవత్సరాల పాటు అనేక రూపాల్లో ఆందోళనలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ ఈనెల 12వ తేదీ నుండి నిరవధిక సమ్మె పిలుపులో బాగంగా బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ముందు టెంట్ వేసి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తోటమద్దులు ప్రారంభించి మాట్లాడడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు, సున్నా నుండి 6 సంవత్సరాల లోపు పిల్లలకు అంగన్వాడీ వర్కర్లు, మినీ వర్కర్లు, హెల్పర్లు అనేక సేవలందిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలు చెల్లించడంలేదు. నిరంతరం నిత్యావసర సరుకుల ధరలు, డీజిల్, పెట్రోల్, గ్యాస్, ఆర్టీసీ, రైల్వే ధరలు పెరుగుతూ వేతనాలు మాత్రం పెరగలేదు. అంగన్వాడీ వర్కర్లు మినీ వర్కర్లు, హెల్పర్లు ప్రస్తుతం ఇస్తున్న గౌరవ వేతనాలతో జీవనం గడపడం కష్టంగా ఉంది. అంతే కాకుండా అంగన్వాడి సెంటర్ల నిర్వహణకు సంబంధించిన బిల్లులన్నీ సకాలంలో చెల్లించక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. తెలంగాణా కంటే రూ.1000/-లు ఎక్కువ వేతనం ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి హామి నెరవేరలేదు. 2022 లోనే సుప్రీంకోర్టు అంగన్వాడీలకి గ్రాట్యూటీ అమలు చెయ్యాలని తీర్పునిచ్చింది, మన రాష్ట్రంలో అంగన్వాడీలకి గ్రాట్యూటీ అమలు చెయ్యటంలేదు. రిటైర్డ్ అయిన సందర్భంలో నామినల్ మొత్తం ఇవ్వటం వలన ఒంటరి మహిళలు కుటుంబ ఆధరణ లేని వాళ్ళు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గత 46 సం?ల నుండి పనిచేస్తున్న అంగన్వాడీలు కనీసం సర్వీసులో ఉండి చనిపోతే మట్టి ఖర్చులు కూడా ఇవ్వటం లేదు. ప్రభుత్వం అందరికీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కూడా అంగన్వాడీలకి అమలు చెయ్యటంలేదు.

అంగన్వాడీ సెంటర్ల నిర్వహణకు వివిధ రకాల యాప్లు తెచ్చారు. ఫోన్లు పనిచెయ్యటంలేదు. ఏ ట్రైనింగ్ ఇవ్వటంలేదు. ఏజెన్సీ, మారు మూల ప్రాంతాల్లో నెట్ సిగ్నల్ ఉండటంలేదు. దీని వలన అంగన్వాడీలు మానసిక వత్తిళ్లకు గురిచేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో అంగన్వాడీలు దశలవారీగా అనేక ఆందోళనలు చేసిన




ఫలితంగా అధికారులతో చర్చలు జరిగిన సమస్యలు పరిష్కారం కాలేదు. ఈ నేపథ్యంలో క్రింది డిమాండ్స్ పరిష్కారం కోసం డిశంబర్ 12 నుండి సెంటర్లని మూసివేసి నిరవధికంగా సమ్మె చేయాలని సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్టియు అనుబంధ అంగన్ వాడీ యూనియన్ నిర్ణయించాయి. ఈ క్రింది సమస్యలు పరిష్కారం కోసం జరిగే నిరవధిక సమ్మె సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు జరగనుందని అన్నింటికీ టీచర్లు,ఆయాలంతా లబ్ధిదారులను ఐక్యం చేసుకొని సమ్మె విజయవంతానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు

# రైతు నగరం వక్ఫ్ బోర్డు భూములపై సిబిఐ విచారణ జరిపించాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 12:



రైతు నగరం వక్ఫ్ బోర్డు లోఉన్న ఉన్న7/34 ఏడు ఎకరాల 34 సెట్ల భూమిని తమ స్వార్ధ రాజకీయాల కోసం ఎవరు అందింది వాళ్ళు అమ్ముకున్నారు ఆ స్థలాలపై సిబిఐ ఎంక్వయిరీ జరిపించాలని ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎండి యూనుస్ డిమాండ్ చేయడం జరిగింది.అందుకే కొద్దిరోజులు కేకలేయడం మానేయడం జరుగుతుంది.ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన ఇదే పరిస్థితి మునిగిపోయేది ముస్లింలే అలాగే రెండు రోజుల క్రితం బోర్డు చట్టాన్ని రద్దు చేయాలని బిజెపి పార్టీ ఎంపీ రాజ్యసభలో చేసుకున్నాడు సులభంగా లోక్సభలో బిల్లు పాస్ అయితే బోర్డు స్థలాలన్నీ అధికారంలో ఉన్నవారు. అదికారులతో ఇష్టమొచ్చిన కాడికి అమ్ముకుంటారు. రాబోయే రోజుల్లో జరిగే పరిస్థితి ఇది తప్ప చంద్రబాబు జగన్మోహన్ రెడ్డి అంతకన్నా ఉద్ధరించలేరు పవన్ కళ్యాణ్ కు కూడా చేతకాదు బిజెపి చట్టం ప్రకారం వెళ్తున్నామని చెప్పి ముస్లింలు అందరికీ మోసం చేస్తున్నారు.ఈ విషయాలు నంద్యాలలో ఉన్న ముస్లిం మైనార్టీ విద్యావంతులందరికీ తెలుసు కానీ ఎన్నికలు వస్తున్నాయి. కాబట్టి కక్కలేక చెప్పలేక ఉన్నారు ముందుగా ముస్లింలే సమైక్యంగా పోరాడి భూములను ఆక్రమించుకొని విద్యకు మసీదులకు కబరస్థానులకు కేటాయించుకుని మిగిలిన వాటి లో పేద పిల్లలకు హాస్టల్ వసతులు కల్పించేందుకు కృషి చేసిన వారికి ఓటేస్తామని ధైర్యంగా తెలియజేయాలి ఇది మన హక్కు అని పోరాడే శక్తి రావాలి అందుకో మత పెద్దలు విద్యావంతులు యువకులు కార్మికులు కర్షకులు అన్ని రాజకీయ పార్టీలు అన్ని సంఘాలు ముందుకు రావాల్సిందిగా ముస్లిం హక్కుల పోరా సమితి రాష్ట్ర కార్యదర్శి యూనుస్ ఒక ప్రకటన తెలియజేశారు.

# సచివాలయ ఉద్యోగి ఆకుల అశోక్ పై వైసీపీ నాయకుడి దాడి హేయమైన చర్య

**- జనసేన మండల అధ్యక్షుడు కామిశెట్టి రమేష్.**

పిడుగురాళ్ల.(
పిడుగురాళ్ల పట్టణంలో 29వ వార్డు సచివాలయంలో విధులు నిర్వహిస్తున్నటువంటి సచివాలయ శానిటైజర్ సెక్రెటరీ ఆకుల అశోక్ పై అదే వార్డుకు చెందిన వైసిపి నాయకులు సైదా దాడి చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని ప్రజాస్వామ్యంలో ఇటువంటి చర్యలు చాలా దుర్మార్గమని, ఉద్యోగస్తులు మీదనే ఈ విధంగా దాడులకు పాల్పడితే ఇక సాధారణ పౌరుల పరిస్థితి ఏమిటని మండిపడ్డారు, వెంటనే అతని పై పోలీసులు కఠిన చర్యలు తీసుకొని ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని, అదేవిధంగా గురజాల నియోజవర్గ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి వెంటనే దీని గురించి స్పందించి అతని శాశ్వతంగా పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు, రాష్ట్ర ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చినటువంటి వైసీపీ ప్రభుత్వం గడిచిన నాలుగేళ్లలో రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగిస్తున్నారని మండిపడ్డారు.రాష్ట్రంలో ప్రజలు అన్నీ గమనిస్తూనే ఉన్నారని రానున్న రోజుల్లో ప్రజలు మీకు తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని తెలియజేశారు,




# పిచ్చికుక్క దాడిలో గాయపడిన బాలుడికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశాలు.

**-ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి.**





ఆంధ్ర ప్రగతి బండి ఆత్మకూరు డిసెంబర్ 12:
మండల పరిధిలోని సంతజుటూరు గ్రామంలో సోమవారం పిచ్చికుక్క చేసిన దాడిలో గ్రామానికి చెందిన తెలుగు వెంకట నాగ కృష్ణ అనే నాలుగు సంవత్సరాల బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స కోసం తల్లిదండ్రులు హైదరాబాదుకు తీసుకెళ్లడం జరిగింది. ఈ విషయాన్ని గ్రామానికి చెందిన వైసిపి నాయకులు దూదేకుల మౌలాలి శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి దృష్టికి తీసుకెళ్లారు. మానవత్వంతో స్పందించిన ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి హైదరాబాద్ వైద్యాధికారులతో చరవాణిలో మాట్లాడి చిన్నారి బాలుడికి మెరుగైన వైద్య చికిత్సలు చేయాలని ఆదేశించారు. అంతేకాకుండా బీద కుటుంబానికి చెందిన వాడు కావడంతో వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి కూడా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.

# సంత జూటూరులో పిచ్చికుక్క స్వైర్య విహారం.

**-నాలుగు సంవత్సరాల చిన్నారిపై పిచ్చికుక్క దాడి.**

**-పట్టించుకోని పంచాయతీ అధికారులు.**

ఆంధ్ర ప్రగతి బండి ఆత్మకూరు డిసెంబర్ 12



బండి ఆత్మకూరు మండల పరిధిలోని సంత జూటూరు గ్రామంలో గత రెండు రోజుల నుండి పిచ్చికుక్క సైదే విహారం చేస్తూ గ్రామస్తులపై దాడి చేస్తున్న గ్రామపంచాయతీ అధికారులు మాత్రం పట్టించుకోకపోవడంపై గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం గ్రామానికి చెందిన తెలుగు నాగరాజు కుమారుడు తెలుగు వెంకట నాగచక్రి నాలుగు సంవత్సరాల బాలుడిపై పిచ్చికుక్క దాడి చేయడంతో తీవ్రంగా గాయాలు కావడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాదుకు తరలించారు. మంగళవారం కంటి వద్ద అయినా తీవ్రమైన గాయానికి ఆపరేషన్ చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ బాలుడిని గాయపరిచిన పిచ్చికుక్క గ్రామంలో పలువురిపై గత రెండు రోజులగా దాడి చేస్తున్నడంతో గ్రామ ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. చర్యలు చేపట్టాల్సిన గ్రామపంచాయతీ అధికారులు తమకేమీ తెలియనట్లుగా వ్యవహరించడం అధికారుల నిర్లక్ష్యం గ్రామ ప్రజల పాలిట శాపంగా మారింది. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకొని పిచ్చికుక్క బారి నుండి ప్రజలను కాపాడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# కరువు మండలంలో ఎకరాకు 30,000 నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలి.

**- నంద్యాల జిల్లా సిపిఐ కార్యదర్శి రంగనాయుడు.**




ఆంధ్ర ప్రతి బనగానపల్లె డిసెంబర్ 12:
బనగానపల్లె కరువు మండలంలొ ఎకరాకు 30 వేల రూపాయలు నష్టపరిహారం తక్షణమే విడుదల చేసి రైతులను ఆదుకోవాలని నంద్యాల జిల్లా సిపిఐ కార్యదర్శి రంగనాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో రంగనాయుడు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో బనగానపల్లె మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రభుత్వం ప్రకటించిందని ప్రకటనకె పరిమితం కాకుండా ఎకరాకు 30 వేల రూపాయల నష్టపరిహారం తక్షణమే విడుదల చేసి రైతులకు ఉపశమనం కలిగించడంతోపాటు రైతు పంట రుణాలు మాఫీ చేయాలన్నారు. అదేవిధంగా అవుకు, కొలిమిగుండ్ల, సంజామల, కోవెలకుంట్ల మండలాల్లో తక్కువ వర్షపాతం నమోదయిందని వాటిని కరువు మండలాల ప్రకటించాలన్నారు. నంద్యాల జిల్లాలో కేంద్ర బృందం కరువు ప్రాంతాల్లో పర్యటించబోతుందని వారిని కలిసి రైతుల పక్షాన నివేదిక ఇస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా రైతులకు పంట సాగు కోసం ఎస్సార్ బీసీ నీళ్లను వారంబంది పద్ధతిలో కాకుండా కంటిన్యూగా విడుదల చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు, సిపిఐ మండల కార్యదర్శి సుబ్బారెడ్డి, ఏఐటీయూసీ నంద్యాల జిల్లా కార్యదర్శి శివ బాలకృష్ణ, నంద్యాల జిల్లా ప్రజా నాట్యమండలి కార్యదర్శి శివయ్య, గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు కాలింగిరి రాముడు, శివ నాగయ్య, సుబ్బయ్య ( రవి) , ఎఐటియుసి కార్యదర్శి కుల్లాయి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు గాలికి..

# ప్రజా ప్రతినిధులేమో సరదాగా యాత్రలకు..!

**- ప్రజాధనంతో కౌన్సిలర్ల విలాసాలు..? - కౌన్సిల్ సాక్షిగా రూ.15లక్షలతో టూర్ ప్లాన్**

**- నంద్యాల పట్టణంలోని డంప్ యార్డులో గత రెండు సవత్సరాలుగా చేస్తున్న లెగసీ శుద్దీకరణకు దిక్కు లేదు కానీ మనోళ్లు సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పై అవగాహన కోసం కేరళ వెళ్ళడం హాస్యాస్పదం.**

**- కమిషనర్ మాత్రం నిధులు మంజూరు కాలేదంటూ దాటవేస్తున్న వైనం**

ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా డిసెంబర్ 12
నంద్యాల మున్సిపల్ ఆఫీసులో ప్రజా ప్రతినిధుల వింత పోకడ ప్రజాధనంతో అత్యంత విలాసవంతమైన బస్సులలో కేరళకు టూర్ వెళ్లారు. పట్టణానికి చెందిన మున్సిపల్ కౌన్సిలర్లు. ఇది ఏమీ అని అడిగిన మీడియా ప్రతినిధులకు మున్సిపల్ కమిషనర్ ఇంకా బిల్లులకు సంభందించిన ఆర్డర్ రాలేదు కదా అప్పుడే ఎందుకు తొందర పడతారు మీరు అని బుకాయించడంగమనార్హం. అయితే కమిషనర్ చెప్పిన మూడు రోజులకే రెండు విలాసవంతమైన బస్సులలో కేరళ ట్రిప్పు వెళ్ళిపోయారు మన కౌన్సిలర్లు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కేరళలో ఎలా చేస్తున్నారనే అంశం మీద మన కౌన్సిలర్లకు అవగాహన కల్పించాలని ఉద్దేశంతో పంపినట్లు తెలుస్తోంది. అయితే గతంలో బీహార్, తమిళనాడు రాస్ట్రాల నుండి మన నంద్యాల డంప్ యార్డ్ కు వచ్చి పోయారు. మన డంప్ యార్డులో గత రెండు సంవ్సరాలుగా లెగసీ వేస్ట్ మేనేజ్మెంట్ చేస్తున్నా కనీసం 10శాతం పనులు చేయించాలని ఘనులు, రూ.15లక్షలతో ఇలా ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడం పట్ల పలు విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.కేవలం పదిమంది అధికారుల బృందం మాత్రం వచ్చి మన సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పరిశీలించి పోయారే కానీ మన దగ్గర ఉన్న కౌన్సిలర్లు అందరూ కేరళ టూర్ వెళ్లడం మాత్రం ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రజాధనాన్ని ఇలా వ్యర్థం చేయడంఎంటి అని పలువురు విమర్శిస్తున్నారు.

వార్డులలో ఎన్నో సమస్యలు చెత్తలా పేరుకుపోయినా వాటి గురించి ఆలోచించి పరిష్కరించే దిశలో మన కౌన్సిలర్లు లేరు అన్న చర్చ కూడా ప్రజల్లో జరుగుతుంది. మరీ ముఖ్యంగా వార్డుల్లో కుక్కలు, కోతులు, పందుల బెడద కూడా విపరీతంగా ఉంటుంది ఇవన్నీ కేవలం సర్వసభ్య సమావేశంలో చర్చకు మాత్రం పరిమితం చేసి ఇష్టానుసారంగా వ్యవహరించడం చర్చనీయాంశం.



# ఎన్నికల నోడల్ అధికారులు బాధ్యతతో విధులు నిర్వహించండి.

## -జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 12:
వచ్చే సార్వత్రిక ఎన్నికలను ప్రశాంతంగా నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లాలో ఏర్పాటుచేసిన నోడల్ అధికారుల బృందాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ నోడల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఎన్నికల నిర్వహణపై నోడల్ అధికారులు, సెక్టోరల్ అధికారులు, పోలీసు సెక్టోరల్ అధికారులు, అన్ని మండలాల తాసిల్దారులు, సంబంధిత అధికారులతో జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డితో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ టీ.రాహుల్ కుమార్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ వెంకటరాముడు,డీఆర్ఓ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు నోడల్ బృందాలు ఏర్పాటు చేశామని... వారికి కేటాయించిన విధులు తు.చ తప్పకుండా పాటించి ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆశించారు. పోలింగ్ కన్నా ముందు చేపట్టాల్సిన పనులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోలింగ్ రోజు చేయాల్సిన పనులు తీసుకోవాల్సిన బాధ్యతలపై జిల్లాలో 17 రకాల కమిటీ బృందాలను ఏర్పాటు చేశామని వేశామని... వారికి అప్పగించిన విధులు బాధ్యతాయుతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. మ్యాన్ పవర్ కమిటీ, ట్రైనింగ్ మేనేజ్మెంట్, మెటీరియల్ మేనేజ్మెంట్, ట్రాన్స్పోర్ట్ మేనేజ్మెంట్, లా అండ్ ఆర్డర్, ఈవీఎం, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, ఎక్స్పెండిచర్ మానిటరింగ్, బ్యాలెట్, పోస్టల్ బ్యాలెట్, మీడియా మేనేజ్మెంట్, కమ్యూనికేషన్ మేనేజ్మెంట్, ఎలక్ట్రోల్ రోల్స్, కంప్లైంట్ రెడ్రస్సల్ కమిటీలు ఏర్పాటు చేశామని... సంబంధిత కమిటీలు భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పనులు బాధ్యతాయుతంగా నిర్వహించాలన్నారు. ఎలాంటి సందేహాలకు తావివ్వకుండా ఎన్నికల సంఘం సూచించిన హ్యాండ్ బుక్కులను క్షుణ్ణంగా చదివి ఆ మేరకు ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.

జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ పోలీసు అధికారులు తమ విధుల పట్ల అప్రమత్తంగా ఉండి పోలింగ్ కేంద్రాలలో గ్రౌండ్ లెవెల్ నుండి అన్ని విషయాలను క్షుణ్ణంగా గమనించి ఆయా గ్రామాల్లో శాంతిభద్రతల విషయమై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. అదేవిధంగా మీరు విధులు నిర్వహిస్తున్న ప్రదేశాల్లో ఎలాంటి అరాచక సంఘటనలు, కక్షలతో కొట్లాటలు, దౌర్జన్యాలు జరిగే అవకాశాలు ఉన్నట్లయితే వెంటనే పై అధికారులకు సమాచారం ఇచ్చినట్లయితే స్పందించగలమని పేర్కొన్నారు. మీరు గ్రౌండ్ లెవెల్ నుండి వర్క్ పూర్తిస్థాయిలో చేయకపోయినట్లయితే చాలా ఇబ్బంది పడాల్సి వస్తుందని సూచించారు.

# విద్యా సాధికారత - జగనన్నతోనే సాధ్యం.

### -నంద్యాలలో 10 వేల మంది విద్యార్థులతో భారీ ర్యాలీ -దిక్కులు పిక్కటిల్లేలా విద్యార్థి లోకం భారీ గర్జన.

### -రాష్ట్ర అభివృద్ధి, విద్యా రంగంలో సంస్కరణలపై మిన్నంటిన నినాదాలు.

### -విద్యార్థుల ర్యాలీకి మద్దతు తెలిపిన రాయలసీమ విద్యార్థి , యువజన సంఘాల జేఏసీ-

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 12:
రాష్ట్రంలో విద్యా సాధికారత - జగనన్నతోనే సాధ్యమని దిక్కులు పిక్కటిల్లేలా నంద్యాల వేదికగా విద్యార్థి లోకం గొంతెత్తి నినదించింది. నంద్యాల జిల్లా వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షులు సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు నంద్యాలలోని స్థానిక పద్మావతి నగర్ జ్యోతిబా పూలే విగ్రహం దగ్గర నుంచి శ్రీనివాస సెంటర్ లోని దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్సార్ విగ్రహం వరకు పది వేల మంది విద్యార్థులతో భారీ ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు పానుగంటి చైతన్య, రాయలసీమ విద్యార్థి, యువజన సంఘాల జేఏసీ ఛైర్మెన్ బి.శ్రీరాములు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నేతలు మాట్లాడుతూ విద్య రంగంలో సమూలమైన మార్పులు తీసుకొస్తూ విద్యార్థుల సంక్షేమం కొరకు విద్యా కానుక, విద్యా దీవెన, వసతి దీవెన లాంటి ఎంతో ప్రతిష్టాత్మక కార్యక్రమములు అమలు చేస్తూ విద్యార్థుల ఆరోగ్యంగా ఉండాలని జగనన్న గోరు ముద్ద గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వలన - వాళ్ళ ప్రభుత్వ పాఠశాలలను,సాంఘిక,సంక్షేమ వసతి గృహాలను,కాలేజ్ భవనాలను నాడు-నేడు అనే కార్యక్రమంతో ఎంతో తీర్చిద్ది విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందిస్తున్న జగనన్న ప్రభుత్వానికి మళ్ళీ అండగా ఉండాలని కోరడం జరిగిందన్నారు.

మా బ్రతుకులు మారాలంటే... మా తలరాతలు మేమే రాసుకోవాలంటే ఉన్నత విద్యా, అత్యున్నత ఉద్యోగ అవకాశాలతో మా జీవన స్థితిగతులలో సమూలమైన మార్పు రావాలంటే మళ్ళీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలంటూ విద్యార్థులు చేసిన నినాదాలతో నంద్యాల హోరెత్తింది. ఈ కార్యక్రమంలో వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు పానుగంటి చైతన్య , రాయలసీమ విద్యార్థి , యువజన సంఘాల జేఏసీ చైర్మన్లు బి.శ్రీరాములు, రామినేని రాజునాయుడు, జేఏసీ అధ్యక్షులు బందెల




ఓబులేసు , కన్వీనర్లు శేక్ రియాజ్ , జయరాజు , రవీంద్ర నాయక్ ,నాగరాజు , రమేష్ , గుట్టపాడు రాజు, వైసీపీ విద్యార్థి విభాగం నేతలు రెడ్డిపోగు ప్రశాంత్, దిలీప్, గౌతమ్ తదితరులు నేతలు దివాకర్ , అశోక్, ఖాదర్, బాలకృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో ఏరియా వైద్యశాల .

### - ఆధునిక యంత్రాలతో పూర్తిస్థాయి రక్త పరీక్షలు.

### - జనవరిలోగా అదనపుగదుల నిర్మాణాలు పూర్తి చేయాలి: అధికారులకు మంత్రి అంబటి ఆదేశం

### - ఏరియా వైద్యశాలలో సిబిపి యంత్రం ప్రారంభోత్సవం

### - ముఖ్యమంత్రి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని రక్తదానంపై సమీక్షా సమావేశంలో మంత్రి అంబటి





సత్తెనపల్లి
గతంలో ఎన్నడూ లేని విధంగా పూర్తిస్థాయిలో వైద్యులు, పరిపూర్ణంగా రక్త పరీక్ష నిర్వహించే అధునాతన యంత్రాలు, ఆక్సిజన్ ప్లాంట్లు, పూర్తికావచ్చిన అదనపు గదులు, ఇలా అన్ని విధాలుగా ఏరియా వైద్యశాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు అన్నారు. మంగళవారం ఏరియా వైద్యశాలలో జరిగిన అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా రక్త పరీక్షల కేంద్రంలో కంప్లీట్ బ్లడ్ పిక్చర్ నివేదిక ఇచ్చే (సిబిపి) యంత్రాన్ని ఆయన ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వ నాణ్యత ప్రామాణిక 'లక్ష్య ' ధ్రువీకరణ పత్రాన్ని క్వాలిటీ మేనేజర్ రాంప్రసాద్ సమక్షంలో వైద్యశాలకు మంత్రి అంబటి అందించారు.అఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ జనవరి నెల మొదటి వారంలోగా అదనపు గదుల నిర్మాణాన్ని పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులను , గుత్తేదారులను ఆయన ఆదేశించారు. వైద్యశాలకు అవసరమైన వనరులు, వసతుల కల్పనపై అభివృద్ధి కమిటీ సమావేశంలో క్షుణ్ణంగా చర్చించారు. రానున్న ఏడాదికి నూతనంగా ఎంపికైన కమిటీ సభ్యులు కొత్త రామకృష్ణ , పువ్వారి శైలజలను అంబటి సన్మానించారు. వారితో పాటు ఈ నెలలో ఉత్తమ సేవలందించిన ఎయిడ్స్ కౌన్సిలర్ రఘునాథ్ ,తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ వాహన చోదకుడు ప్రవీణ్ లను మంత్రి అంబటి అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సత్కరించారు.ఈనెల 21వ తేదీన యువ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జరగనున్న రక్తదాన శిబిరం నిర్వహణపై ఆయన సమీక్ష నిర్వహించారు. అందుకు అవసరమైన ఏర్పాట్లను సిద్ధం చేసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి పట్టణ వైద్యులు, పల్నాడు జిల్లా వైద్య విభాగం అధ్యక్షులు గజ్జల నాగభూషణ్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గీతా హాసంతి లు సహకరిస్తారని సూచించారు. అనంతరం అభివృద్ధి కమిటీ సభ్యులు, సామాజిక సేవకుడు కొత్త రామకృష్ణను ఉత్తమ సేవలందిస్తున్నందుకు గాను మంత్రి అంబటి సత్కరించి, సన్మానించి, అభినందనలు తెలియజేశారు.కార్యక్రమంలో పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు అచ్యుత శివప్రసాద్, ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ లక్ష్మణరావు, అభివృద్ధి కమిటీ సభ్యులు, పరువులు ప్రజాప్రతినిధులు, నాయకులు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నరసింగపాడు లో యువనేత డాక్టర్ కోడెల శివరాం ప్రత్యేక పూజలు.



నకరికల్లు.(
తెలుగుదేశం పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ నాయకులు, యువనేత డాక్టర్ కోడెల శివరాం నర్సింగపాడు లోని అన్నపూర్ణ సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారికి సతి సమేతంగా ప్రత్యేక పూజలు చేశారు. కార్తీక మాసం ముగింపు సందర్భంగా నియోజకవర్గంలోని నకరికల్లు మండలం నర్సింగపాడు గ్రామంలో వేంచేసిన అన్నపూర్ణ సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవాలయం నందు మంగళవారం యువ నేత డాక్టర్ కోడెల శివరాం, పద్మప్రియ దంపతులు ప్రత్యేక అభిషేకములు, పూజలు చేశారు. ముందుగా ఆలయ అర్చకులు, ఆలయ నిర్వాహకులు యువనేత డాక్టర్ కోడెల శివరామ్ కు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. రైతులు బాగుండాలని, నియోజక వర్గంలో సమస్యలు పరిష్కారం కావాలని, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావాలని మనస్ఫూర్తిగా ఆ విశ్వేశ్వరుని కోరుకున్నట్లు యువనేత డాక్టర్ కోడెల శివరాం తెలిపారు. కార్యక్రమంలో కోడెల వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కోడెల అభిమానులు పాల్గొన్నారు.

## మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా రంగిశెట్టి సుమన్



సత్తెనపల్లి
సత్తెనపల్లి పురపాలక సంఘం లో ఫ్లోర్ లీడర్ గా తెలుగుదేశం పార్టీకి చెందిన మేరీ గ్రేస్ ని ఆ పార్టీ ఎంపిక చేసిన విషయం విదితమే. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీకి మిత్రపక్షంగా ఉన్న జనసేన పార్టీకి ఉన్న ఏకైక కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్ ని డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా ఎంపిక చేసినట్లుగా సత్తెనపల్లి జనసేనపార్టీ సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు తెలిపారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ ఇన్-చార్జి కన్నా లక్ష్మీనారాయణతో సంప్రదింపులు జరిపినట్లు బొర్రా తెలియజేశారు. ఈ సందర్భంగా ఇరు పార్టీల నాయకులు మేరీగ్రేస్, సుమన్ లను అభినందించారు. పట్టణ ప్రజల తరపున, వారి సమస్యలను మున్సిపల్ సమావేశాల్లో బలమైన గొంతుని వినిపించి పోరాడాలని కన్నా, బొర్రాలు సూచించారు.

# యన్,టి,ఆర్,భవన్ వద్ద "కోడెల" అధ్వర్యంలో అన్న క్యాంటీన్.



సత్తెనపల్లి.(
ఆకలితో ఉన్నవారికి పట్టెడు అన్నం పెట్టాలని తమ అభిమాన నాయకుడు స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఆశయాలను నిర్విఘ్నంగా తనయుడు యువ నేత డాక్టర్ కోడెల శివరామ్ కొనసాగిస్తున్నారు. స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు చారిటబుల్ ట్రస్ట్ మరియు ఇస్కాన్ ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో మొబైల్ అన్న క్యాంటీన్ ద్వారా జరుగుతున్న అన్నదాన కార్యక్రమం నిర్విఘ్నంగా జరుగుతుంది. ఇందులో భాగంగా ఈ రోజు సత్తెనపల్లి పట్టణంలో మంగళవారం ఎన్టీఆర్ భవన్ వద్ద సత్తెనపల్లి పట్టణంలో నిరుపేదలకు ఉచితంగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు పార్టీ తెలుగు యువత కార్యకర్తలు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని నిరుపేదలు, రైతుకూలీలు, వృద్ధులకు, అన్నదానం ఏర్పాటు చేశారు.తండ్రిలానే సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న యువనేత డాక్టర్ కోడెల శివరామ్ చేస్తున్న సేవలకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ విజేతలను అభినందించిన జన సేన నాయకుడు కొంజేటి నాగ శ్రీను రాయల్.





వినుకొండ.
డిసెంబర్ నెల 8, 9 ,10 ,తేదీలలో బాపట్ల జిల్లా మార్టూరు మండలం వివేకనంద నెక్స్ట్ జెన్ స్కూల్ నందు రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో రాష్ట్ర నుంచి 18 జిల్లాలు బాల బాలికలు పాల్గొనగా 2- 0 తేడాతో బాపట్ల జిల్లా గుంటూరు జిల్లా పై గెలిచి మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది.పి ఈ టి సురేంద్ర ఆధ్వర్యంలో షూటింగ్ బాల్ లో క్రీడల్లో స్టేట్లో ఫస్ట్ నిలిచింది. ఈ టీంలో కెప్టెన్ గా వల్లపు పూర్ణచంద్రరావు, వినయ్ శివకృష్ణ అనిల్ కుమార్, కార్తీక్ , రాము, శ్రీకాంత్ నాగరాజు గెలుపొందిన విద్యార్థులు ను వినుకొండ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త కొంజేటి నాగ శ్రీను రాయల్ విజేతలను ఘనంగా అభినందించారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో తోడ్పడతాయని ఆయన తెలియజేశారు.

# సాగర తీరంలో భక్తుల తాకిడి



నర్సాపురం
పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం మండలం వేములదీవి చిన్నలంక సాగర తీరంలో శ్రీ గంగా పార్వతీ సమేత విశ్వేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీక ఆఖరి సోమవారం సందర్భంగా స్వామివారికి ఏకాదశి రుద్రాభిషేకం పత్ర పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది అనంతరం కార్తీక వన సమారాధన జరిగింది. ఇక పలుచోట్ల నుంచి భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు అలాగే ఎదురుగా ఉన్న కోనసీమ జిల్లా అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయానికి అభిముఖంగా ఇక్కడ నూతన శివాలయం నిర్మాణం జరుగుతుంది భవిష్యత్తులో ఇక్కడ ఒక పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతుందని వేద పండితులు తెలియజేశారు.